# PRESS NOTE

తేది:15-03-2022
జోగుళాంబ గద్వాల్ జిల్లా

జిల్లాలో నిరుద్యోగులైన యువతీ యువకులు పోలీస్ కానిస్టేబుల్ & ఎస్సై ఉచిత శిక్షణ కు సంబంధిత పోలీస్టేషన్లో పేరు నమోదు చేసుకోగలరు
----- జిల్లా ఎస్పీ శ్రీ జె. రంజన్ రతన్ కుమార్

గద్వాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భారీ ఎత్తున పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్సై ఉద్యోగాల నియమకాల నోటిఫికేషన్ జారీ చేయనున్న నేపథ్యంలో జిల్లాలో నిరుద్యోగులైన యువతి యువకులకు తోడ్పాటు అందించుటకు జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉచిత పోలీసు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఎస్పీ శ్రీ జె. రంజన్ రతన్ కుమార్ గారు తెలిపారు.

అందుకుగాను రేపు తేది: 16-03-2022 నుండి 22-03-2022 తేది వరకు అర్హులైన ఆసక్తిగల యువతి యువకులు వారియొక్క పేరు, తండ్రి పేరు, కులము, ఎత్తు, విద్య అర్హతలు,ఫోటోలు, మరియు పూర్తి వివరాలను వారి వారి సంబంధిత పోలీస్టేషన్లలో తేది:22-03-2022 రాత్రి 9 గంటల వరకు నమోదు చేసుకో గలరు.

పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ (స్క్రీనింగ్ టెస్ట్) అర్హతపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

స్క్రీనింగ్ టెస్ట్ ఎక్కడ ఎప్పుడు నిర్వహించడం జరుగుతుందో తదుపరి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని , స్క్రీనింగ్ టెస్ట్ లో క్వాలిఫై అయినా యువతీ యువకులకు ఉచిత పోలీస్ శిక్షణ అందించడం జరుగుతుందని ఆసక్తి గల యువతి యువకులు తమ తమ పోలీస్ స్టేషన్ లలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ జె.రంజన్ రతన్ కుమార్ గారు తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయం
జోగుళాంబ గద్వాల్ జిల్లా